# వాద్వానీ ఫౌండేషన్‌తో 'మిట్స్' ఒప్పందం

**కురబలకోట:** నేషనల్ ఎంటర్‌పెన్యూర్ నెట్‌వర్క్ బెంగళూరు వాద్వానీ ఫౌండేషన్ వారితో అనుబంధ ఒప్పందం కుదుర్చుకున్నామని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను పారిశ్రామికవేత్తలుగా తయారుచేయడానికి కావల్సిన శిక్షణకు తగిన మెటీరియల్ ఇక్కడ అంజేస్తారని తెలిపారు. ఈ మెటీరియల్ ఆన్‌లైన్, మొబైల్ అప్లికేషన్ ద్వారా విద్యార్థులకు అందుబాటులో వుంటాయని పేర్కొన్నారు. ఈ అనుబంధ ఒప్పందంలో విక్రంజిత్ మిస్రా, రీజనల్‌మేనేజర్ విభాధిపతి డాక్టర్ ప్రదీప్‌కుమార్, ఐఐఐసి డీన్ డాక్టర్ రాంప్రసాద్‌రావు, ఇడిసి సెల్ కోఆర్డినేటర్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

Fri, 23 September 2016
epaper.prajasakti.com/c/13413188

# పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు సహకారం

**కురబలకోట, న్యూస్‌టుడే:** బెంగళూరుకు చెందిన 'నేషనల్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ నెట్‌వర్క్' (ఎన్‌ఈఎన్) కంపెనీతో మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల అనుబంధ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు ఆ సంస్థ రీజనల్ మేనేజర్ విక్రంజిత్‌మిశ్రా, మిట్స్ ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ అనుబంధ ఒప్పంద పత్రాలపై గురువారం సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మిట్స్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఎన్‌ఈఎన్ సహకారం అందిస్తుందన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. వీటికి అవసరమైన సామగ్రిని ఎన్‌ఈఎన్ అందిస్తుందన్నారు. తద్వారా విద్యాకాలం పూర్తయిన తర్వాత విద్యార్థులు ఉద్యోగాల కోసం వెతకడం వదిలేసి సొంత పరిశ్రమల స్థాపన వైపు దృష్టి సారించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా



అనుబంధ ఒప్పంద పత్రాన్ని చూపుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్, కంపెనీ ప్రతినిధి విక్రంజిత్

వారితోపాటు మేనేజ్‌మెంట్ విభాగాధిపతి డాక్టర్ ప్రదీప్‌కుమార్, ఐఐఐసీ డీన్ డాక్టర్ రాంప్రసాదరావు, ఈడీసీ సెల్ సమన్వయకర్త డాక్టర్ వరప్రసాద్ తదితరులు ఉన్నారు.



# ఎన్‌ఈఎన్‌తో మిట్స్ ఎంవోయూ ఒప్పందం

**కురబలకోట** : బెంగళూరు వాద్వానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేషనల్ ఎంట ర్ ప్రినియల్ షిప్ నెట్ వర్క్‌తో మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడు తూ యువ పారిశ్రామిక వేత్తలను తయారు చేయడానికి కావల్సిన శిక్షణా తరగతులను ఈ సంస్థ అందివ్వనున్నట్లు తెలిపారు. వి ద్యార్థులకు కావాలసిన మెటీరియల్‌ను మొ బైల్ అప్లికేషన్స్ ద్వారా ఆన్‌లైన్‌లో అందు బాటులో ఉంచడం జరుగుతుందన్నారు. కాగా సంస్థ ప్రతినిధులు నిర్వహించే శిక్షణా తరగులకు విద్యార్థులు హాజరై నైపుణ్యాలు పెంపొందించుకుని ఉపాధి, ఉద్యోగవకా శాలను పొందవచ్చన్నారు. ఈసందర్భంగా రీజనల్ మేనేజర్ విక్రమ్‌జిత్‌మిశ్రాతో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈకార్యక్రమంలో విభాగాధిపతి ప్రదీప్‌కుమార్, డీన్ రాంప్రసాద్‌రావు, కోఆర్డినేటర్ డాక్టర్ వరప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.



**ఎన్‌ఈఎన్ ప్రతినిధులతో ఒప్పందం కుదుర్చుకుంటున్న ప్రిన్సిపాల్ యువరాజ్**

ఆంధ్రజ్యోతి Fri, 23 September 2016
epaper.andhrajyothy.com//c/13413106

# విద్యార్థులను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేసేందుకు శిక్షణ



విశాలాంధ్ర- కురబలకోట : విద్యార్థులను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడానికి కావాల్సిన శిక్షణను మరియు అందుకు అవసరమైన మెటీరియల్‌ను అందిస్తు న్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా॥ యువరాజ్ తెలిపారు. గురువారం మిట్స్ కళాశాలలో బెంగుళూరుకు చెందిన నేషనల్ ఎంటర్ ప్రనీయర్ షిప్ నెట్‌వర్క్, వాద్వాని ఫౌండేషన్ వారితో అనుబంధ ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ నందు మరియు మొబైల్ అప్లికేషన్ ద్వారా విద్యార్థులకు అందుబాటులో ఉంటాయని విద్యార్థు లంతా ఉపాధి అవకాశాలు ఇతరులకు కల్పించేలా ఎదగాల న్నారు. ఇందుకు ఈ సంస్థ సహాయ సహకారాలు అందిస్తుందని ఈ సంస్థ దేశ వ్యాప్తంగా ఎన్నో రకాలైన పోటీలను విద్యార్థులలో గల వ్యాపార పరిజ్ఞానాన్ని భయట పెట్టడానికి కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని అన్నారు. ఈ పోటీలకు మిట్స్ కళాశాల విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. అలాగే వీరు నిర్వహించే శిక్షణా కార్యక్రమాలకు కూడా హాజరుకావాలని విద్యార్థులు తమ ఉద్యో గాల కొరకు ఎన్నో సంస్థలకు దరఖాస్తు చేసుకుంటారని అయితే విద్యార్థులే ఒక వ్యాపార వేత్తగా మారితే మరికొందరికి ఉపాధి అవకాశాలు కల్పించినవారు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ విక్రమ్‌జిత్‌మిశ్రా, విభాగాధిపతి ప్రదీప్ కుమార్, ప్రిన్సిపాల్ యువరాజ్, డీన్ ఐఐఐసి డాక్టర్ రాంప్రసాద్‌రావు, ఇడిసెల్ కోఆర్డినేటర్ వరప్రసాద్‌లు పాల్గొన్నారు.